వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 29 సెప్టెంబరు, 2023



## ములుగు మెడికల్ కాలేజీకి మంత్రి హరీష్ రావు శంకుస్థాపన

**ములుగు (వాయిస్ టుడే)** ములుగు జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కాలేజీ నిర్మాణ పనులకు గురువారం మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు రూ. 180 కోట్లతో మెడికల్ కాలేజీని. ములుగు మండలం రామచంద్రపుర్ లో రూ.2.36 కోట్లతో నిర్మించే 33/11కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన, జిల్లా ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన నవ జాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే సీతక్క అధికారులు పాల్గొన్నారు.



## ఏనుమాములకు తప్పకుండా హాజరవుతా

**వాయిస్ టుడే వరంగల్:** వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్, 75 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఎనమాముల మార్కెట్ రావాల్సిందిగా హైదరాబాద్ లో ఐటి మరియు పురపాలన శాఖ మంత్రి కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్,ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్,ఛాంబర్ ఆ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ మోగిలి చంద్రమోగిలి,కోశాధికారి ఆలే సంపత్,చిల్లి సెక్షన్ ప్రెసిడెంట్ కరాని రాజు ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ అక్టోబర్ 6వ తేదీన పలు అభివృద్ధి శంకుస్థాపన పనుల ప్రారంభోత్సవానికి వరంగల్ విచ్చేస్తున్నామని ఎమ్మెల్యే నరేందర్ కోరిక మేరకు ఎనమాముల మార్కెట్ కు తప్పకుండా హాజరవుతానని మంత్రి కేటీఆర్ తెలిపారు



## టు ఇంక్లైన్ మోరి కార్మికులకు పెద్ద సమస్య...!

**పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే) గోదావరిఖని:** వర్షాలు వచ్చినప్పుడు టూ ఇంక్లైన్ మోరి నుండి రాత్రి వేళలో విధులకు వెళ్లి సింగరేణి కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని సంవత్సరాల నుండి ఈ ఇబ్బంది ఎదుర్కొంటున్న కార్మికులు. ఇప్పటికైనా పరిష్కారం అయ్యేనా? వర్షాలు పడినప్పుడు గోదావరిఖని లో పలు కాలనీల నుండి వచ్చు మురుగు నీరు జిడికే 2 ఇంక్లైన్ మోరి (అండర్ పాస్) వద్ద అధిక మొత్తంలో నీరు నిల్వ ఉండి వాహన రాకపోకలు ఇబ్బంది తలెత్తుతున్నాయి పరిష్కరించేందుకు. ఈ రోజు ఆర్.జి వన్ ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ అధికారులతో కలిసి తనిఖీ చేయటం జరిగింది. వెంటనే జిడికే 2 ఇంక్లైన్ మోరి (అండర్ పాస్) వద్ద వర్షపు నీరు నిల్వ ఉండకుండా, వరద నీరు వచ్చినప్పుడు అక్కడ నిల్వ ఉండకుండా వెళ్ళే విధంగా తగిన మరమత్తులు చేయాలని అధికారులకు సూచించారు. తదనంతరం జనగామ గ్రామం సందర్శించి గతంలో కురిసిన బారి వర్షాలతో గోదావరి వరద వుధృతి కారణంగా దెబ్బ తిన్న జనగామ గ్రామం లోని శివాలయం నుండి గోదావరి నదికి వెళ్ళే సిసి రోడ్డు మధ్య లోని కొట్టుకు పోయిన కల్వాట్లు ను దెబ్బతినటం రోడ్లు వలన గ్రామ ప్రజలు వ్యవసాయం పనులకు వెళ్ళే రైతులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు దీనిని వెంటనే తగిన మరమత్తులు చేయాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.జిఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిలాధ్ ఉన్ నభి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో:** మిలాద్-ఉన్-నబీ సందర్భంగా శంభునిపేట జంక్షన్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు

మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి, కరుణ, ధార్మిక చింతన, దాతృత్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తదనంతరం తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ జబ్బార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని ముస్లిం సోదరీమణులకు వస్త్రాలను అందించారు. తదనంతరం శంభునిపేట వాస్తవ్యులు అమీర్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేసిన ప్రతిఒక్కరిని అభినందించి సర్టిఫికెట్స్ అందజేశారు. పై కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్,కూడ డైరెక్టర్ మోడెం ప్రవీణ్, హైమత్, జబ్బార్, నజీర్, సలావోద్దీన్,ఫీరోజ్,ముక్తార్ మాలిక్,సల్మాన్ హాజరయ్యారు




## కొత్తగూడెంలో కన్నుల పండుగలా గణనాథుడి శోభాయాత్ర

**కొత్తగూడెం/వాయిస్ టుడే:** కొత్తగూడెం పట్టణంలో గణనాథుడి శోభాయాత్ర కన్నులపండుగ లా జరిగింది. పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరిన గణనాథుడిని ఉత్సవకమిటీలు నిమజ్జనం కోసం భద్రాచలం గోదావరికి తరలిస్తున్న క్రమంలో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో వందలాది విగ్రహాలు వాహనాల్లో తరలి రావడంతో సందడి నెలకొంది. బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన వేదికపై నుంచి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ఉత్సవ విగ్రహాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తెచ్చాయని, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడినాయన్నారు. ఇదే ఆనవాయితీని భవిష్యత్తులో కొనసాగించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో, అన్ని జాగ్రత్తలు పాటించి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉత్సవ కమిటీలను, యువతను అయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, నాయకులు వై శ్రీనివాసరెడ్డి, జర్పుల ఉపెందర్ తదితరులు ఉన్నారు.





## శాంతియుతంగా నిమజ్జనం...

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గణేష్ శోభయాత్ర శాంతియుత వాతావరణం లో జరిగింది. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఎఎస్పి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకొని భారీగా పోలీసు బందోబస్తు మధ్య శోభయాత్ర కొనసాగింది బుధవారం సాయంత్రం ఒకటో నెంబర్ గణపతి రైల్వే స్టేషన్ నుండి శోభయాత్ర ప్రారంభమైంది. ప్రభుత్వ విప్ కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శోభాయాత్ర ప్రారంభించారు. పోలీస్, ఫైర్, ఫారెస్ట్. రెవెన్యూ, మున్సిపల్ ఇతర శాఖలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శోభయాత్ర నిర్వహించాయి.



## మొండికుంట లడ్డును లక్ష రెండు వేలకు కేశవ నాయుడు

**అశ్వాపురం, సెప్టెంబర్ 28:(వాయిస్ టుడే)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలోని రామాలయం ఫ్రెండ్స్ యూత్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 54 కేజీల లడ్డు వేలం పాటను కేశవ స్వామి నాయుడు రూ లక్షా రెండు వేలకు(1,02,000) కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక లడ్డుని కైవసం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఉన్నారు. బ్యాండ్ మేళాలతో కళాకారులతో పురవీధులలో ఊరేగింపుగా నిమజ్జన కార్యక్రమం అట్టాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక భక్త బృందం కమిటీ సభ్యులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

### ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

**కామారెడ్డి ప్రతినిధి 28(వాయిస్ టుడే)** బీ మైనార్టీ మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని సత్య గార్డెన్ లో గురువారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ మహిళలు భర్తకు చేదోడు వాదోడుగా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో భరోసా పథకం కింద కుట్టుమిషన్లను ఇస్తున్నారని తెలిపారు. మహిళలకు ఉపాధి లభిస్తుందన్నారు. మైనారిటీలు అన్ని వర్గాల ప్రజలతో చదువులో రాణించాలని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. వీటి ద్వారా మైనార్టీ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్య ను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పై ఏడాదికి రూ.1.25 లక్షలు ఖర్చు చేసి పౌష్టికాహారం, దుస్తులు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. పేద మైనార్టీ విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి రూ. 20 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. మైనార్టీ యువతులకు షాదీ ముబారక్ పథకం కింద ప్రభుత్వం రూ.100,116 ఆర్థిక సాయం అందజేస్తుందని పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని మసీదులు, ఈదుగాల అభివృద్ధికి రూ. కోటి పది లక్షల రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. మహిళలు కుట్టు మిషన్ల ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ ఇంతియా ఇసాక్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దీన్, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందుప్రియా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.






## మాటలు ఒక రకంగా... చేతలు ఒక రకంగా ఉన్నాయి...

### ప్రస్తుత బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వం


**గంభీరావుపేట సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దత్త సాయి ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సమావేశము మాజీ ఎమ్మెల్యే, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ కటకం మృత్యుంజయం విలేకరుల సమావేశం నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్న ఈ సమావేశంలో కటకం మృత్యుంజయం మాట్లాడుతూ రాష్ట్రం తెచ్చుకున్నది నీళ్ళు, నిధులు, నియామకాలు ఆధారంగానే అని చెప్పారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అలా లేదని అందుకు భిన్నంగా కార్యక్రమాలను చేస్తున్నారని ఆయన అన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని రాష్ట్రంలో ఒక శక్తిగా తయారు చేస్తామని రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని తెలియజేశారు. తెలంగాణలో తమ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రాయ శక్తుల కృషి చేస్తామని రాష్ట్రంలో తమతో కలిసి వచ్చే పార్టీలతో పొత్తు ఉంటుందని కొద్ది రోజుల్లో ఆ విషయాలను తెలియజేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. . భారతీయ రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు లక్ష ఎకరాలకు నీళ్లు అందిస్తామని చెప్పారని మన నీళ్లను కృష్ణ గోదావరి ద్వారా ఆంధ్రులు దోచుకుపోతున్నారని ఆనాడు చెప్పిన మాటలకు పొంతన లేదని ఈ సందర్భంగా అన్నారు. ఇప్పుడు నిర్మించిన కాలేశ్వరం ద్వారా ఉమ్మడి జిల్లాలకు పదివేల ఎకరాలకు నీరు అందించామని అధికారికంగా ఒక ప్రకటన చేయించాలని కటకం మృత్యుంజయం డిమాండ్ చేశారు. అప్పర్ మానేరు కు నీరు వస్తే లక్ష ఎకరాలకు నీళ్లు వచ్చేవని,తొమ్మిదవ ప్యాకేజీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. వర్షాలకు వరదలకు సిరిసిల్ల కలెక్టరేట్ ఆఫీస్ మునిగిపోతే కూడా కాలేశ్వరం నీళ్లే అని ప్రజాప్రతినిధులు అబద్ధాలు చెప్పుకోవడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్రంలో నిధుల ప్రవాహం భావిస్తున్నామని చెబుతున్న నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఎన్ని నిధులు కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులను కూడా పక్కదారి పట్టిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు ఎన్ని నిధులు ఇచ్చారు చెప్పాలని

ఆయన అన్నారు. గంభీరావుపేటకు చెందిన పాటి రాజం మంత్రిగా ఉన్న సమయంలోనే గంభీరావుపేటకు ముప్పై పడకల ఆసుపత్రిని ప్రభుత్వ కళాశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాటి రాజం ద్వారానే గంభీరావుపేటలో ఏర్పాటు చేయడానికి తాను ఎంతో కృషి చేశానని చెప్పారు. ముఖ్యంగా పశువుల ఆసుపత్రిని నెలకొల్పడానికి అప్పుడున్న పాటి రాజాం కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. కార్యక్రమంలో కటకం మృత్యుంజయంతో పాటు జిల్లా అధ్యక్షుడు మేకల కమలాకర్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## అధ్వానంగా మారిన రోడ్డు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి )28 సెప్టెంబర్ 2023:** సిద్దిపేట జిల్లా తొగుట మండలం లింగంపేట గ్రామ రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది గత కొద్ది రోజులుగా వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సమయంలో వాహనాలు నడవడం వలన రోడ్డు పూర్తిగా దెబ్బతిన్న దాని అప్పటినుండి తిరిగి రోడ్డును పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పాలకులు స్పందించి రోడ్డు మరమాతులు చేసి వాహనదారులకు ఇబ్బందులు తొలిగిపోయేలా చూడాలని కోరుచున్నారు.



## దుబ్బాకలో నల్ల బ్యాడ్జీలు ధరించి అంగన్వాడిల సమ్మె

**దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) 28 సెప్టెంబర్ 2023:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసేది ఏమీ లేదని అంగన్వాడి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అంగన్వాడీ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం నిదుట అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 18 వ రోజు కొనసాగించారు 18వ రోజు సమ్మెలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి అంగన్వాడి ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అంగన్వాడీ ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప అంగన్వాడీ ఉద్యోగులకు పని తగ్గ వేతనం కూడా అందజేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం గత 18వ రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు రోడ్డుపైకి వచ్చి నిరసన సమ్మె లు చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను పరిష్కారించకుంటే ఆందోళనను ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు.

